Regd. No H 18

విడిప్రతి 0-30 పై.

19-12-69 శుక్రవారం

# జన్మభూమిరైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 51

ఎలక్ట్రిక్ రీ-వైండింగు
మరియు
రిపేరింగు పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోను: 459.

తెలుగుపటీచర్ల పరీక్షలు
కాంచేవారి తెలుగు సాహిత్య ఓకారద, అదార్శ పరీక్షలకు దరఖాస్తులు, రుసుములు 31-12-69 వరకు స్వీకరించబడును. ఈ పరీక్షలలో ప్యాసయిన వారు టి. వ. స్కూళ్ళయందు తెలుగు టీచర్లుగా పనిచేయవచ్చును. ఉచిత వివరములకు.
K. V. N. R. Naidu,
C/o. కె. బలరామయ్య, న్యూస్ ఏజంటు,
నార్తురాజుపాళెం, నెల్లూరుజిల్లా.

# గురుమూర్తి ఎన్నిక జరగకుండాచేయాలనితెలంగాణా సమైక్యవాదుల పట్టుదల!

నీలం సంజీవరెడ్డిగారు రెండవసారి హైదరాబాదు వచ్చి నిజంగానే సంచలనాన్ని లేవదీశారు. ఈయన్ను ఈసారి తన పూర్వ అనుయాయులైన మంత్రులు అర్జు — డాక్టర్ లక్ష్మీనరసయ్య, బి. సంజీవరెడ్డి కలుసుకున్నారు. వీరి మిలాఖత్ బహిరంగంగానే జరిగింది.

వీరు సంజీవరెడ్డిగారి సలహా పాటించక మంత్రివర్గంలో చేరిపోయిననాడే, తమ నాయకుని వదిలేశారు. వారికి మాట ఇచ్చాము, మంత్రివర్గంలో చేరక తప్పలేదని సంజాయిషీకూడా చెప్పుకున్నారు.

**మా హైదరాబాదు విలేఖరి**

కాని ఈసారి మళ్ళీ వీరు నీలంవారిని కలుసుకొనడంలో అంతరార్థం తెలియలేదు, ఎవరూ ఏమీ చెప్పడంలేదు కనుక.

వీరి విషయమేమోకాని చెంచురామానాయుడుగారు సిండికేట్‌లో చేరిపోతారన్నవార్త రాజధానిని క్రితంవారం ముంచెత్తింది. ఈయనకూడా నీలంవారిని కలుసుకున్నారు. ఈయన స్వయంగా ఏమీ చెప్పరు కనుక, ఈయన ఏంచేయబోతున్నారో చెప్పడం కష్టం.

ప్రదేశ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీపదవికి రాజీనామాపెట్టి, సిండికేటులో కలిసిపోయిన టి. సి. కొండయ్యగారు, ఈయన సహచరులు, చెంచురామానాయుడుగారిపైన చాలా గట్టి వత్తిడి తెస్తున్నట్లు అందరికీ తెలిసినదే. అట్లాగే వీరిద్దరికీ గల స్నేహంకూడా తెలియనిదికాదు. ఒక ఆనం సంజీవరెడ్డిని మంత్రివర్గంలో చేర్చుకున్న నాటినుంచి, నెల్లూరు కాంగ్రెస్ వర్గాల్లో ముఖ్యమంత్రిపట్ల ప్రబలుతున్న వ్యతిరేకతకూడా రహస్యం కాదు.

ఈ పరిస్థితిలో చెంచురామానాయుడుగారు తన సహచరవర్గాన్ని కూడగట్టుకొనే నిమిత్తం సిండికేటులో చేరిపోవాలని నిశ్చయిస్తే ఆశ్చర్యపడనక్కరలేదు. నాయుడుగారుగనుక యిలాచేస్తే, ఆంధ్రదేశంలో నీలంవారికి గట్టి పునాది ఏర్పడుతుందనడంలో సందేహంలేదు. రాను రాను సంజీవరెడ్డిగారి పూర్వానుయాయులు పలువురు మళ్ళీ ఆయన అండన చేరవచ్చును.

ఆంధ్ర ప్రాంతంలోవలెనే తెలంగాణాలోకూడా సంజీవరెడ్డిగారు కొత్త సంచలనాన్ని కలిగించారు. ప్రత్యేక తెలంగాణాను కోరే కాంగ్రెస్‌వాదులంతా ఏకగ్రీవంగా ప్రధానమంత్రి కాంగ్రెస్‌లో చేరిపోవడానికి నిశ్చయించుకున్నారు. కాని తెలంగాణాకు ప్రత్యేక ఎడ్‌హాక్ కమిటీ వేస్తామని సంజీవరెడ్డిగారు తెలియజేసినవెంటనే వారిలో చీలికలు వచ్చాయి. తరువాత తెలంగాణా విదర్భలాంటి చిన్న ప్రాంతాల ప్రజల అభిమతాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సరిహద్దులను మార్పుచేసేటందుకు ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలని సిండికేటు కాంగ్రెస్ కోరవచ్చునన్నవార్తకూడా వెలువడింది. దీనితో ప్రధానమంత్రితో పొందవలసిన అవసరమేముంది, తెలంగాణా ఆందోళన అంత ముమ్మరంగా జరిగినప్పటికీ, బ్రహ్మానందరెడ్డిగారిని కాదని ఆమె ఏంచేయగలిగారని వాదించేవారి సంఖ్య హెచ్చుతున్నది. తెలంగాణా ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు కె. అచ్యుతరెడ్డి అందుకు ముందంజవేశారు. ఆయన సిండికేట్‌లో చేరిపోతున్నట్టు ప్రకటించదలచుకున్న సమయంలో, డాక్టర్ చెన్నారెడ్డి ఆయన్ను కలుసుకొని అతి కష్టంతో అలా వ్యక్తిగతమైన నిర్ణయం తీసుకోవద్దు, అది తెలంగాణా ఉద్యమానికే హానికరం, అందరం కలిసి ఏదోవొక నిర్ణయానికి వద్దామని చెప్పి ఒప్పించారు. డిసెంబరు 16న తెలంగాణా కాంగ్రెస్ వాదులు, ప్రత్యేక రాష్ట్రాన్ని కోరేవారు, వ్యతిరేకించేవారుకూడా (ముఖ్యమంత్రిని వ్యతిరేకించేవారు) నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశమై తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటుచేయాలని ఏకగ్రీవంగా ప్రధానమంత్రి కాంగ్రెస్ అధినేతలను కోరుతూ తీర్మానించారు. ఈ సమావేశ కర్త టి. రాజారామ్ విలేఖరులతో మాట్లాడుతూ, తమకోర్క నెరవేరేటందుకు నిరవధికంగా నిరీక్షిస్తామనుకోవడం పొరబాటని స్పష్టీకరించారు. అంటే వచ్చే పది పదిహేను రోజుల్లోపల తమ కనీసపుకోరికను తీర్చక పోయినట్లయితే — వీరంతా ప్రధానమంత్రినే బలపరుస్తారనుకోవడం పొరపాటవుతుందన్న మాట.

ఈ విషయం ప్రధానమంత్రి కాంగ్రెస్ నాయకులను బాగా కలవరపెట్టిందనడానికి దామోదరం సంజీవయ్యగారు ఢిల్లీనించి చేసిన ప్రకటనలే తార్కాణం. తెలంగాణాకు అన్యాయం చేసిన వారిలో నీలంవారు అగ్రగణ్యులని, కాంగ్రెస్ సంస్థలో చీలికలకు ఈయన పదవీదాహమే ముఖ్య కారణమని సంజీవయ్యగారు విమర్శించారు. అంతేగాక త్వరలో జరగనున్న ప్రధానమంత్రి కాంగ్రెస్ కార్యవర్గం ఈ విషయమై చర్చించి తగు నిర్ణయం చేయగలరనికూడా తెలంగాణా వారికాయన హామీయిచ్చారు.

అంతే ఈ విషయమంత సుసాధ్యమైనదికాదు. ప్రత్యేక కాంగ్రెస్‌సంఘం ఏర్పాటుకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు పూర్తిగా వ్యతిరేకులు. వీరి మాటనుకాదనగలిగిన స్థితిలో ప్రధానమంత్రి లేకన్న విషయం, సంజీవయ్యగారిని కాంగ్రెస్ అధ్యక్షు— చేయుటేప్పుడే తెలిపోయింది. అంతేకాక, తెలంగాణా ప్రాంతపు 185 మంది ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులలో 82 మందిచేత ఒక సంయుక్త పత్రికను ముఖ్యమంత్రికి, ప్రధానికి, కాంగ్రెస్ కార్యాలయ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంగారికి, పంపించారు. అందులో ప్రత్యేక రాష్ట్రకాంగ్రెస్ సంఘం తెలంగాణాకు అవసరంలేదని, అలా ఏర్పాటుచేసినట్లయితే అది రాష్ట్ర విచ్ఛిత్తికి దారి తీస్తుందని పేర్కొన్నారు. ఎవరైనద్దరి చేత ఇలా సంతకాల సేకరణ చేయ

— కొరవ 5 వ పేజీలో

అత్యధికశక్తి కలిగిన క్రొత్తరకం
ఎంటోరిన్ 25-ఎండ్రిన్ 25% E.C.




వరి తెగుళ్ళ నివారణకు
అద్భుతంగా పనిజేస్తుంది!

అధికశక్తి కలిగిన ఎంటోమావారి
ఎండ్రిన్ 25% వరికి వచ్చు

మోముపిప్పి, తెల్లతెగులు,
పచ్చపురుగు, ఆకుముడత

మున్నగు తెగుళ్ళను శీఘ్రముగానివారించుటయేకాక మందు చల్లినతర్వాత వర్షము వచ్చినను మందు కొట్టుకొనిపోకుండా మందులో నే సమకూర్చబడిన జిగురు పదార్థము ఆకులపై అంటిపెట్టుకొని వుండి పురుగులను చంపుటకూడా దీని ప్రత్యేకత.

ట్రేడ్ మార్కు—
ఓం ENTOMA

ఇన్‌సెక్టిసైడ్స్ అండ్ అలైడ్ కెమికల్స్,
మద్రాసు-45.

★★★25% ఎండ్రిన్ వాడిన ఎంతోమంది రైతులు, ఇది చాల బాగ పనిజేసినట్లు, తెగుళ్ళను అనతికాలంలో అరికట్టినట్లు వ్రాస్తూ, తమ సంతసాన్ని తెలిపారు. మీరూ వాడి ఎందుకు లాభం పొందకూడదు?

దొరుకుచోటు:— రైతుడిపో - బారకాసు - నెల్లూరు. ఫోను: 556

**DWARAKA**

Stockists :
MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD — NELLORE
Telephone : 946.

Latest & Moderate Varieties Available.

Rate fixed by the Government & Mills.

